ప్రభాత
ఉదయం
తెలుగు దినపత్రిక




సంపుటి: 3 | సంచిక: 328 | పేజీలు: 6 | వెల: రూ.3/- | ఆదివారం 8 మార్చి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# మావో అగ్రనేతల లొంగుబాటు

## 130 మంది ఒకేసారి ఆయుధాలు అప్పగింత

## పూర్తి భద్రత.. భరోసా

## మావోయిస్టులకు తెలంగాణ సీఎం రేవంత్ పిలుపు



**హైదరాబాద్, మార్చి 7 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టుల ఏరివేత , జనజీవన స్రవంతిలోకి వారిని ఆహ్వానించే క్రమంలో ఒక భారీ పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో ఏకంగా 130 మంది మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించి లొంగిపోయారు. దశాబ్దాల కాలంగా అడవుల్లో సాయుధ పోరాటం చేస్తున్న ఇంతటి భారీ సంఖ్యలో సభ్యులు ఒకేసారి లొంగిపోవడం రాష్ట్ర శాంతిభద్రతల చరిత్రలో ఒక కీలక మైలురాయిగా నిలిచింది. ఈ కార్యక్రమంలో డిజిపి సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు పార్టీకి చెందిన కీలక నేతలు ఉన్నారు. మొత్తం 130 మందిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు , ఒక ప్రాంతీయ కమిటీ సభ్యుడు , 10 మంది డివిజనల్ కమిటీ సభ్యులు , 46 మంది ఏరియా కమిటీ సభ్యులు , 70 మంది పార్టీ సభ్యులు ఉన్నారు. పార్టీ వ్యూహరచనలో, కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషించే ఇంతమంది అగ్రశ్రేణి నేతలు లొంగిపోవడం వల్ల మావోయిస్టు క్యాడర్‌కు పెద్ద దెబ్బ తగిలినట్లయింది. కేవలం వ్యక్తులు మాత్రమే కాకుండా, అత్యాధునిక ఆయుధాలను కూడా వారు పోలీసులకు అప్పగించారు. మొత్తం 124 తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 1 ఇన్సాస్ ఎల్ఎంజి రైఫిల్, 31 ఏకే-47 రైఫిళ్లు, 21 ఇన్సాస్ రైఫిళ్లు, 20 ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, 18 .303 రైఫిళ్లు, ఇతర 33 రకాల ఆయుధాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హింసను వీడి జనజీవన స్రవంతిలో చేరాలనుకునే వారికి ప్రభుత్వం ఎప్పుడూ స్వాగతం పలుకుతుందని తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం తరపున ప్రకటించిన పునరావాస ప్యాకేజీలను తక్షణమే అందిస్తామని, వారి కుటుంబాలకు మెరుగైన జీవితాన్ని కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ..మిగతా 2లో

# ఏఐ గేమ్ ఛేంజర్




## నాలెడ్జ్ ఎకానమీకి చిరునామా ఏపీ.. అమరావతిలో 9 సిటీలు

## ఫెర్టిలిటీ రేటును 2.1కు పెంచుతాం

## ఏజింగ్ సమస్య వస్తే తీవ్ర నష్టం

## పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీని తెస్తున్నాం

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు

## రైసినా డైలాగ్ - 2026 సదస్సులో కీలక ప్రసంగం

**న్యూఢిల్లీ, మార్చి 7 (ప్రభాత ఉదయం)**

ఢిల్లీలో జరుగుతున్న ప్రతిష్టాత్మక రైసినా డైలాగ్ 2026 సదస్సులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక అంశాలపై చర్చించారు. 2016 నుంచి నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ సదస్సుకు తొలిసారిగా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. 110 దేశాల నుంచి సుమారు 2,700 మంది మేధావులు, వ్యూహకర్తలు హాజరైన ఈ వేదికపై, కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ సమక్షంలో చంద్రబాబు నాయుడు భారత్, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ గమనాన్ని ఆవిష్కరించారు. మూడు దశాబ్దాల క్రితం తాను ప్రారంభించిన ఐటీ విప్లవం నేడు తెలుగు రాష్ట్రాల ..మిగతా 2లో

# చిరంజీవికి ఎన్టీఆర్ నేషనల్ అవార్డు



## ఉత్తమ నటుడిగా నాగచైతన్య, ఉత్తమ నటిగా రష్మిక

## ఉత్తమ దర్శకుడిగా సాయిలు

## ఉత్తమ చిత్రంగా రాజు వెడ్స్ రాంబాయి

**హైదరాబాద్, మార్చి 7 (ప్రభాత ఉదయం)**

గద్దర్ సినీ అవార్డులను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. 2025లో విడుదలైన చిత్రాలకు గద్దర్ అవార్డులను శనివారం ప్రకటించారు. అగ్ర నటుడు చిరంజీవిని ఎన్టీఆర్ జాతీయ పురస్కారంతో సత్కరించనున్నారు. ఇక, ప్రముఖ ..మిగతా 2లో

# పెట్రోల్, డీజిల్ ధరలు పెంచం

## ఇంధన నిల్వలు మెరుగ్గా ఉన్నాయి

## వంట గ్యాస్‌కు కొరత లేదు

## పరిస్థితి నియంత్రణలోనే ఉంది

## కేంద్ర ప్రభుత్వం స్పష్టీకరణ




**న్యూఢిల్లీ, మార్చి 7 (ప్రభాత ఉదయం)**

మధ్యప్రాచ్యంలో నెలకొన్న గందరగోళాన్ని చూసిన ప్రతి సామాన్యుడికి ఒక ప్రశ్న తొలచివేస్తుంది. భారతదేశంలో పెట్రోల్ -- డీజిల్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయా? అనే పుకార్లకు కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ప్రస్తుత ప్రపంచ పరిస్థితి ఉన్నప్పటికీ, దేశంలో పెట్రోల్ -- డీజిల్ ధరలలో పెరుగుదల ఉండదని ప్రభుత్వ వర్గాలు స్పష్టం ..మిగతా 2లో

# తమిళనాట విజయ్ సూపర్ సిక్స్

## ఎన్నికల మ్యానిఫెస్టోలో కీలక హామీలు

## ఏటా ఆరు గ్యాస్ సిలిండర్లు ఉచితం

## నవ వధువులకు తులం బంగారం

## ప్రతీ విద్యార్థికి రూ. 15 వేలు సాయం

## తెరపైకి విప్లవాత్మక పథకాలు ప్రకటన



**తమిళనాడు , మార్చి 7 (ప్రభాత ఉదయం)**

తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త ప్రకంపనలు సృష్టిస్తున్న నటుడు, తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్.. మహాబలిపురంలో జరిగిన భారీ బహిరంగ సభలో తన పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోని కీలక హామీలను ప్రకటించారు. ప్రధానంగా మహిళలు, పిల్లలు, వృద్ధుల సంక్షేమమే తన లక్ష్యమని చాటిచెప్పిన విజయ్, ప్రస్తుత రాజకీయ ముఖచిత్రాన్ని మార్చే విధంగా విప్లవాత్మక పథకాలను తెరపైకి తెచ్చారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, రాష్ట్రంలో అమల్లో ఉన్న పథకాల కంటే మెరుగైన ప్రయోజనాలను తన మేనిఫెస్టోలో పొందుపరిచారు. విజయ్ ప్రకటించిన హామీల్లో అన్నపూర్ణి సూపర్ సిక్స్ పథకం అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 6 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. అలాగే, కుటుంబ పెద్దలైన మహిళలకు అందించే నెలవారీ గౌరవ వేతనాన్ని ఏకంగా రూ. 2,500 కు పెంచుతున్నట్లు వెల్లడించారు. 60 ఏళ్ల లోపు వయసున్న మహిళా కుటుంబ పెద్దలందరికీ ఇది వర్తిస్తుందని, అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం ఈ పథకం నుంచి మినహాయింపు ఉంటుందని ఆయన వివరించారు. ఆడపిల్లల వివాహాల విషయంలో తల్లిదండ్రులపై భారం తగ్గించేందుకు సోదరుడి సారె అనే వినూత్న పథకాన్ని విజయ్ ప్రకటించారు. ఈ పథకం ద్వారా పెళ్లి కుమార్తెకు ప్రభుత్వం తరపున పుట్టింటి కానుకగా ఒక తులం బంగారం, పట్టు వస్త్రాన్ని అందజేస్తారు. మరోవైపు, విద్యా రంగంలో సంస్కరణలు తెస్తూ కామరాజర్ విద్యా హక్కు పథకాన్ని ప్రకటించారు. 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులు బడి మానేయకుండా ఉండేందుకు, ప్రతి తల్లి లేదా సంరక్షకురాలికి ఏడాదికి రూ. 15,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. మహిళలు, పిల్లలు, వృద్ధుల రక్షణను తమ పార్టీ ప్రాథమిక సూత్రంగా విజయ్ అభివర్ణించారు. వీరి సంక్షేమం కోసం ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామని, అది నేరుగా ముఖ్యమంత్రి హోదాలో తన పర్యవేక్షణలోనే పనిచేస్తుందని విజయ్ భరోసా ఇచ్చారు. సమాజంలో బలహీన వర్గాలకు భద్రత కల్పించడంతో పాటు, అవినీతి రహిత పాలనను అందిస్తామని ఆయన ఉద్ఘాటించారు.

# కర్ణుడు కాదు కుంభకర్ణుడు

## రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఆగ్రహం

## పేదల గుండెల మీద తన్నే దుర్మార్గుడని ఆగ్రహం

## రేవంత్ రెడ్డి కర్ణుడే అయితే రైతుబంధు ఎందుకు వేయడం లేదని ప్రశ్న

## హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చుతున్నారన్న హరీశ్ రావు

**హైదరాబాద్, మార్చి 7 (ప్రభాత ఉదయం)**



తాను కర్ణుడిలాంటి వాడినన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. చొప్పదండి నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కర్ణుడు కాదని, కుంభకర్ణుడని ఎద్దేవా చేశారు. తనను తాను కర్ణుడితో పోల్చుకుంటున్న ముఖ్యమంత్రి మహాక్రూరుడు అని మండిపడ్డారు. కర్ణుడు మాటతప్పని వాడని, తన కవచ కుండలాలను కూడా దానం చేసిన త్యాగధనుడని అన్నారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల ..మిగతా 2లో

# పెట్రోల్, డీజిల్ ధరలు పెంచం

**మొదటి పేజీ తరువాయి...**

చేశాయి. భారతదేశ ఇంధన నిల్వలు నిరంతరం మెరుగుపడుతున్నాయి. ఇది ప్రజల జేబులపై ద్రవ్యోల్బణ భారాన్ని తగ్గిస్తుంది. ఇజ్రాయెల్- అమెరికా దాడులతో ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి దగ్గర ఉద్రిక్త వాతావరణ నెలకొంది. భారత్ తన క్రూడ్ ఆయిల్ దిగుమతుల్లో సగానికిపైగా పైగా ఈ జలసంధి నుంచే తీసుకువస్తోంది. దీంతో ఈ అంశం తీవ్ర ఆందోళనలు కలిగిస్తోంది. ఇక్కడ రవాణాకు ఏ మాత్రం ఆంటంకం ఏర్పడినా ఇంధన, సరకు రవాణా వ్యయాలు భారీగా పెరుగుతాయి. భారత ఆర్థిక వ్యవస్థపై ఇది పెను భారాన్ని మోపనుంది. అయితే ఇప్పటికే ఇరాన్‌పై యుద్ధంతో పెట్రోల్ షార్టేజ్ వస్తుందని ఇప్పటినుంచే నిల్వ చేయడం మొదలుపెట్టేశారు. ధరలు పెరుగుతాయన్న ఆందోళన మొదలైంది. ఈ భౌగోళిక రాజకీయ సంక్షోభాన్ని గ్రహించిన భారత ప్రభుత్వం తన దిగుమతి విధానంలో గణనీయమైన మరియు గణనీయమైన మార్పును తీసుకుంది. గతంలో, ముడి చమురు కోసం మనం హోర్ముజ్ జలసంధి మార్గంపై ఎక్కువగా ఆధారపడి ఉండేవాళ్ళం. ఇప్పుడు, ప్రభుత్వం ఇతర, సురక్షితమైన




ఎంపికల నుండి చమురు దిగుమతులను 10 శాతం పెంచింది. దీని ప్రత్యక్ష ఫలితంగా, గతంలో 60 శాతం ఉన్న హోర్ముజ్ జలసంధి ద్వారా దిగుమతులు ఇప్పుడు 70 శాతానికి పెరిగాయి. ఈ వ్యూహాత్మక చర్యకు ధన్యవాదాలు, మనకు ఇప్పుడు ముడి చమురు, శుద్ధి చేసిన పెట్రోలియం ఉత్పత్తుల తగినంత సౌకర్యవంతమైన నిల్వలు ఉన్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

**వంట గ్యాస్ ప్రభావం ఎంత?**

గత 12 సంవత్సరాల డేటాను పరిశీలిస్తే, ఉజ్వల యోజన లబ్ధిదారులకు సిలిండర్ ధర రూ. 110 పెరిగింది. ఈ ధర 2014లో సిలిండర్‌కు రూ. 500 నుండి ఇప్పుడు రూ. 610కు చేరుకుంది. ఇటీవలి రోజుల్లో ఎల్పీజీ నిల్వల గురించి కొన్ని ఆందోళనలు ఉన్నాయి, కానీ ప్రభుత్వం ఇప్పుడు ఉత్పత్తిని తిరిగి ప్రాధాన్యత ఇవ్వడానికి వేగంగా కృషి చేస్తోంది. పరిస్థితి ఇప్పుడు నియంత్రణలో ఉందని ప్రభుత్వం తెలిపింది. సహజ వాయువు రంగంలో భారతదేశం కూడా బలమైన స్థానాన్ని సంపాదించింది. ఇరాన్ దాడులు, హోర్ముజ్ జలసంధి ఉద్రిక్తతల కారణంగా ఖతార్‌లోని రాస్ లఫాన్ ఉత్పత్తి కేంద్రం ప్రస్తుతం మూసివేశారు. అయితే, సరఫరా మార్గం తిరిగి తెరిచిన వెంటనే గ్యాస్ సరఫరాలను తిరిగి ప్రారంభిస్తామని ఖతార్ భారతదేశానికి హామీ ఇచ్చింది. ప్రస్తుత ఓదార్పు ఏమిటంటే, దేశంలో ఇప్పటికే మిగులు నిల్వలు ఉన్నాయి. అనేక ఇతర దేశాలు కూడా సరఫరా చేయడానికి భారతదేశానికి ప్రతిపాదనలను సమర్పిస్తున్నాయి. భారతదేశంలో ఎరువుల ఉత్పత్తి, దిగుమతి రెండూ గ్యాస్ సరఫరాపై ఆధారపడి ఉన్నందున, ఎరువుల మంత్రిత్వ శాఖతో ఉన్నత స్థాయి చర్చలు కూడా జరుగుతున్నాయి. ఇదిలావుంటే, తాజాగా హోర్ముజ్ జలసంధి ద్వారా సరుకు రవాణా తిరిగి ప్రారంభమైంది. ఇరాన్ అధ్యక్షుడు మహమూద్ పెజెష్కియన్ ఇరాన్ పొరుగు దేశాలు తమ సొంత భూభాగం నుండి దాడి చేయకపోతే వాటిని లక్ష్యంగా చేసుకోదని హామీ ఇచ్చిన తర్వాత ఈ మార్పు వచ్చింది.

# చిరంజీవికి ఎన్టీఆర్ నేషనల్ అవార్డు

**మొదటి పేజీ తరువాయి...**

నటుడు కమల్ హాసన్‌ను పైడి జయరాజ్ అవార్డు, గేయ రచయిత సుద్దాల అశోక తేజను సినారె అవార్డు వరించింది. 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ద్వారా సర్టిఫికెట్ పొందిన చిత్రాలకు, షార్ట్‌ఫిల్మ్‌లకు ఈ అవార్డులు ప్రకటించారు. మార్చి 19 ఉగాది రోజున ఈ పురస్కారాల ప్రదానం జరగనుంది. ఈ ప్రకటన సినీ వర్గాల్లో, అభిమానుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. గతేడాది ప్రారంభమైన ఈ పురస్కారాల పరంపర, ఈసారి మరిన్ని ప్రతిష్ఠాత్మక విభాగాలతో ముందుకు వచ్చింది. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవికి 'ఎన్టీఆర్ నేషనల్' అవార్డు ప్రకటించడం విశేషం. తెలంగాణ ప్రభుత్వం నంది అవార్డుల స్థానంలో సినీ కళాకారులకు గద్దర్ అవార్డులను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దాదాపు దశాబ్ద కాలంపాటు నిలిచిపోయిన ప్రభుత్వ పురస్కారాల సంప్రదాయం రేవంత్‌రెడ్డి సర్కార్‌లో మళ్లీ ప్రారంభం కావడంతో కళాకారులకు ఎంతగానో ప్రోత్సాహంగా ఉందని సినీ ప్రముఖులు చెబుతున్నారు. ఈసారి ఉగాది రోజున సినీతారల సందడితో ఈ వేడుకను అత్యంత వైభవంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్వహించనుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్' రెండో విడత విజేతలను జ్యూరీ కమిటీ ప్రకటించింది. ఈ ఏడాది అవార్డుల్లో దిగ్గజ నటీనటులు, సాంకేతిక నిపుణులకు పెద్దపీట వేశారు. ఈ ఏడాది వివిధ విభాగాల్లో ఎంపికైన ప్రముఖుల జాబితాను ప్రకటించింది. స్పెషల్ అవార్డుల విభాగంలో ఎన్టీఆర్ జాతీయ అవార్డు – చిరంజీవిని వరించింది. రఘుపతి వెంకయ్య అవార్డు – రమేశ్ ప్రసాద్, పైడి జయరాజ్ అవార్డు – కమల్ హాసన్,నాగిరెడ్డి చక్రపాణి అవార్డు – అశ్వనీదత్,ఏఎన్ఆర్ అవార్డు – జయసుధ, టీఎల్.కాంతారావు అవార్డు – ఆర్.నారాయణ మూర్తి,సి.నారాయణ రెడ్డి అవార్డు – సుద్దాల అశోక తేజ,బీఎన్ రెడ్డి అవార్డు – సింగీతం శ్రీనివాసరావులను వరించాయి. ఇక ఉత్తమ చిత్రంగా రాజు వెడ్స్ రాంబాయి, ఉత్తమ ద్వితీయ చిత్రంగా దండోరా, ఉత్తమ తృతీయ చిత్రంగా ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షోలను ఎంపిక చేశారు. ఉత్తమ నటుడు – నాగచైతన్య (తండేల్),ఉత్తమ నటి – రష్మిక (ది గర్ల్ ఫ్రెండ్),ఉత్తమ దర్శకుడు – సాయిలు (రాజు వెడ్స్ రాంబాయి),బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ అన్ నేషనల్ ఇంటిగ్రేషన్ – తండేల్,ఉత్తమ సందేశాత్మక చిత్రం – కోర్ట్,ఉత్తమ ప్రజాదరణ చిత్రం – సంక్రాంతికి




వస్తున్నాం,ఉత్తమ నూతన దర్శకుడు – సాయి మార్తాండ్ (లిటిల్ హార్ట్స్),ఉత్తమ బాలల చిత్రం–అనగనగా ఉత్తమ సహాయ నటుడు – శివాజీ (దండోరా),ఉత్తమ సహాయ నటి – భూమిక (యుఫోరియా),ఉత్తమ సంగీత దర్శకుడు – మార్క్ రాబిన్ (దండోరా),ఉత్తమ గాయకుడు – అనురాగ్ కులకర్ణి (రాజు వెడ్స్ రాంబాయి),ఉత్తమ గాయని – సాహితీ చాగంటి (కన్నప్ప), ఉత్తమ బాలనటుడు – మాస్టర్ రోహన్ (ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో),ఉత్తమ కథా రచయిత – గుణశేఖర్ (యుఫోరియా),ఉత్తమ స్క్రీన్ ప్లే – అనిల్ రావిపూడి (సంక్రాంతికి వస్తున్నాం),ఉత్తమ గేయ రచయిత – నందకిశోర్ (కుబేర),ఉత్తమ సినిమాటోగ్రాఫర్ – కార్తీక ఘట్టమనేని (మిరారు),ఉత్తమ ఎడిటర్ – శ్రీకర్ ప్రసాద్ (మిరారు),ఉత్తమ ఆడియోగ్రాఫర్ – ఎం.ఆర్ రాధాకృష్ణన్ (కిష్కింధపురి),ఉత్తమ కొరియోగ్రాఫర్ – సందీప్ (ఛాంపియన్),ఉత్తమ ఆర్ట్ డైరెక్టర్ – తోటతరణి (ఛాంపియన్),ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్ – గోవిందరాజు (అఖండ -2),ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్ – చంద్రకాంత్ (ఛాంపియన్),ఉత్తమ యాక్షన్ కొరియోగ్రాఫర్ – పీటర్ హెయిన్స్ (ఛాంపియన్),స్పెషల్ జ్యూరీ అవార్డుల కింద శ్రీరాజ్ రాచకొండ (23 ఫిల్మ్),చైతు జొన్నలగడ్డ (రాజు వెడ్స్ రాంబాయి),రోషన్ మేక (ఛాంపియన్), అనంతిక (8 వసంతాలు)కు దక్కాయి. గద్దర్ అవార్డులపై సినీరంగం హర్షం వ్యక్తం చేస్తోంది. ఈ అవార్డులను మార్చి 19న ఉగాది పర్వదినం సందర్భంగా అత్యంత వైభవంగా నిర్వహించే వేడుకలో ప్రదానం చేయనున్నారు. స్పెషల్ జ్యూరీ చైర్మన్‌గా నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ నేతృత్వంలోని కమిటీ ఈ అవార్డులను ఎంపిక చేసింది.



## మావో అగ్రనేతల లొంగుబాటు

**మొదటి పేజీ తరువాయి...**

ఇచ్చారు. తుపాకీ గొట్టం ద్వారా కాకుండా, చర్చలు మరియు ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే సమస్యల పరిష్కారం సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. 130 మంది మావోయిస్టుల లొంగుబాటుకు అధికారులు చాలా కృషిచేశారు. లొంగిపోయిన మావోయిస్టుల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తున్నాం. శాంతియుత మార్గాలతోనే ఎలాంటి సమస్యకైనా పరిష్కారం లభిస్తుంది. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలోకి రావాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. గణపతి ఆరోగ్యం బాగోలేదని తెలిసిందని.. ఆయన సరెండర్ అయితే రక్షణ కల్పిస్తామని రేవంత్ హామీ ఇచ్చారు.

## ఏఐ గేమ్ ఛేంజర్

**మొదటి పేజీ తరువాయి...**

నుంచి ప్రపంచవ్యాప్తంగా నిపుణులను అందించిందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. భారత్ ప్రస్తుతం ప్రపంచ నాలెడ్జ్ ఎకానమీలో అగ్రగామిగా ఉందని, ప్రపంచంలోని 60 శాతం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ఇక్కడే ఏర్పాటు కావడం మన ప్రతిభకు నిదర్శనమని పేర్కొన్నారు. యూపీఐ వంటి డిజిటల్ కరెన్సీ సంస్కరణలు భారతదేశ ముఖచిత్రాన్ని మార్చేశాయని, గూగుల్ వంటి దిగ్గజ సంస్థ విశాఖలో 15 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు రావడం శుభపరిణామమని ఆయన గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తు సాంకేతికతపై స్పందిస్తూ, అమరావతిని క్వాంటం వ్యాలీ గా తీర్చిదిద్దుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. కేవలం

## కర్ణుడు కాదు కుంభకర్ణుడు

**మొదటి పేజీ తరువాయి...**



గుండెల మీద తన్నే దుర్మార్గుడని అన్నారు. రేవంత్ రెడ్డి కర్ణుడిలాంటి వాడే అయితే రైతు బంధు ఏది, ఇళ్లు కూలగొట్టి విధ్వంసం సృష్టించడం ఎందుకని నిలదీశారు. కేసీఆర్ వ్యవసాయాన్ని పండుగలా మారిస్తే రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టారని మండిపడ్డారు. 24 గంటల విద్యుత్, ఆరు గ్యారెంటీ హామీల అమలు ఎక్కడ అని ప్రశ్నించారు. కేసీఆర్ అభివృద్ధికి కేరాఫ్ అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం విధ్వంసానికి కేరాఫ్ అని విమర్శించారు. రేవంత్ రెడ్డికి విమర్శలు చేయడంపై ఉన్న దృష్టి రైతుల కష్టాల మీద లేదని అన్నారు. తొమ్మిదిన్నరేళ్ల పాలనలో అభివృద్ధి అంటే ఏమిటో చూపించామని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక చేసిందేమీ లేదని విమర్శించారు. హైడ్రా పేరుతో, మూసీ సుందరీకరణ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం పేదల ఇళ్లను కూల్చుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డిని కుంభకర్ణుడితో పోల్చవచ్చని హరీశ్ రావు అన్నారు. ఎందుకంటే ఎన్నికలు రాగానే ఆయన నిద్రలేస్తారని, ఎన్నికలయ్యాక కేసీఆర్, బీఆర్ఎస్ మీద నిందలు వేయడమే రేవంత్ రెడ్డికి తెలుసని అన్నారు. కరోనా సమయంలోనూ కేసీఆర్ ప్రభుత్వం రైతు బంధు వేసిందని గుర్తు చేశారు.



# ఏఐ గేమ్ ఛేంజర్

**మొదటి పేజీ తరువాయి...**

సాంకేతికతనే కాకుండా, క్వాంటం కంప్యూటింగ్ పరికరాలను తయారు చేసి ప్రపంచానికి అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. సైబరాబాద్‌ను నిర్మించిన అనుభవంతో, ఇప్పుడు అమరావతిని కాలుష్య రహిత బ్లూ-గ్రీన్ సిటీగా, టెక్నాలజీ , ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ల అద్భుత మిశ్రమంగా నిర్మిస్తున్నానని తెలిపారు. ప్రపంచ స్థాయి కంపెనీలను భారతీయులే నడిపిస్తున్న తరుణంలో, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు అమరావతిలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అనేది ప్రపంచ గతిని మార్చే 'గేమ్ చేంజర్' అని చంద్రబాబు అభివర్ణించారు. ఏఐ , క్వాంటం కంప్యూటింగ్ వినియోగంపైనే దేశాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, అందుకే ఏపీలో ఏఐ ఆల్గారిథమ్స్ , ట్రైనింగ్ కోసం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. కేవలం ఐటీకే పరిమితం కాకుండా.. అమరావతిలో 9 రకాల వినూత్న నగరాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే డ్రోన్ అంబులెన్స్‌లు రియాలిటీగా మారబోతున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో భారతీయ మేధావులు సిలికాన్ వ్యాలీకి తరలివెళ్లారని , అయితే ఇప్పుడు పరిస్థితులు మారి రివర్స్ మైగ్రేషన్ మొదలవుతోందని ముఖ్యమంత్రి విశ్లేషించారు. నిపుణులు ఉన్న చోటికే అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయని, దూరంతో సంబంధం లేకుండా ఎక్కడి నుంచైనా పనిచేసే వీలుందని చెప్పారు. అలాగే, పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రీన్ ఎనర్జీ కారిడార్లను అభివృద్ధి చేస్తున్నామని, ఏపీలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే భారత్ విద్యుత్‌ను ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సదస్సులో అత్యంత ఆసక్తికరమైన అంశం జనాభాపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు. గతంలో జనాభా నియంత్రణ గురించి మాట్లాడిన తాను, ఇప్పుడు ఏజింగ్ సమస్యను గుర్తించి జనాభా వృద్ధిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఫెర్టిలిటీ రేటును 1.5 నుంచి 2.1కి పెంచేలా పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ ని రూపొందించామని చెప్పారు. ఇందులో భాగంగా మూడో బిడ్డ పుడితే రూ.25 వేల ఆర్థిక సాయం, నెలవారీ ప్రోత్సాహకాలు, చైల్డ్ కేర్ లీవ్స్ వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నట్లు వివరించారు. మైక్రో ఫ్యామిలీల నుంచి మళ్ళీ పెద్ద కుటుంబ వ్యవస్థ వైపు ప్రజల ఆలోచనా విధానాన్ని మార్చాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. ప్రపంచంలో భారతీయులే అత్యుత్తమ డిప్లమాట్లు. వారు ఎక్కడికి వెళ్లినా స్థానికులతో కలిసిపోయి ప్రపంచ సంక్షేమానికి సేవలు అందిస్తారు అని చంద్రబాబు ప్రశంసించారు. సహకార ఫెడరలిజం ద్వారా కేంద్ర, రాష్ట్రాలు కలిసి పనిచేస్తూ ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. మేధావులు, వ్యూహకర్తల నుంచి వచ్చే అత్యాధునిక ఆలోచనలను అమలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని సదస్సులో స్పష్టం చేశారు.

# భారతదేశంలో ఫిజికల్ లిటరసీ రావాలి





జిమ్నాస్టిక్ విన్యాసాలతో బుద్ధ అరుణా రెడ్డి

## ప్రముఖ జిమ్నాస్ట్ బుద్ధ అరుణారెడ్డి

**బుద్వేల్, మార్చి 7 (ప్రభాత ఉదయం)**

భారత దేశంలో ఫిజికల్ లిటరసీ ని సాదించడానికి తాను పనిచేస్తానని ప్రముఖ ఇండియన్ జిమ్నాస్ట్ బుద్ధ అరుణారెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు ఫిజికల్ లిటరసీ పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నారులకు చదువులో ఏబీసీడీ లు ఎలా ముఖ్యమో ప్రతి ఒక్కరికి చిన్ననాటి నుంచి వ్యాయమం అంతే ముఖ్యమన్నారు.

**2018 వరల్డ్ కప్ లో జిమ్నాస్టిక్స్ లో బ్రాంజ్ మెడల్ సాదించిన బుద్ధ అరుణారెడ్డి :**

రాజేంద్రనగర్ హైదర్ గూడ శివానగర్ కు చెందిన బుద్ధ అరుణారెడ్డి విధ్యాభ్యాసం అంతా నగరంలోనే జరిగింది. మూడు సంవత్సరాల వయస్సు నుంచే ఆమె కరాటే లో శిక్షణ పొందింది. కరాటే మాస్టారుగా ఉన్న ఎం బాలసుబ్రమణ్యం బుద్ధ అరుణారెడ్డి కి ఉన్న ప్రతిభ ను గుర్తించి ఆమెను తల్లిదండ్రుల సహకారంతో జిమ్నాస్టిక్స్ లో చేర్చారు. ఆనాటి నుంచి అంచెలంచెలుగా ఎదిగిన బుద్ధా అరుణారెడ్డి రాష్ట్ర స్థాయిలో అనేక మెడల్స్ ను సాదించింది. 2018లో అస్ట్రేలియ మెల్బోర్న్ లో జరిగిన వరల్డ్ కప్ పోటీలలో బుద్ధ అరుణారెడ్డి జిమ్నాస్టిక్స్ లో బ్రాంజ్ మెడల్ ను భారతదేశానికి అందించారు. 2020 లో టోక్యో లో




అంతర్జాతీయ జిమ్నాస్ట్ బుద్ధ అరుణా రెడ్డి

జరిగే ఒలంపిక్స్ కు అర్హత సాదించడానికి చేసిన ప్రాక్టీసు లో కుడి కాలికి గాయమై ఒలంపిక్స్ పోటీలకు దూరమైనారు. అయినా పట్టువదలకుండ 2019 లో కూడా ప్రయత్నం చేశారు. ఆ ప్రయత్నాలలో ఆమెకు ఆరు సార్లు కాలుకు శస్త్ర చికిత్సలు జరిగాయి

**ఆక్టివ్ రూట్స్ పేరుతో ఫౌండేషన్ ఫస్ట్ ఫిట్నెస్ స్టూడియో స్థాపన :**

అంతర్జాతీయ జిమ్నాస్ట్ అయిన బుద్ధ అరుణారెడ్డి అత్తాపూర్ లో ఆక్టివ్ రూట్స్ పేరుతో ఫౌండేషన్ ఫస్ట్ ఫిట్నెస్ స్టూడియో ను స్థాపించారు. ఇందులో అనుభవజ్ఞులైన కోచ్ లను ఏర్పాటు చేసి ఒక సంవత్సరం వయస్సున్న చిన్నారుల నుంచి 70 సంవత్సరాల వయస్సున్న వృద్ధుల వరకు ఫిట్నెస్ పై శిక్షణ, అవగాహన, డైట్ విషయాలలో జాగ్రత్తలు, విజియోథెరఫీ లాంటి అనేక సౌకర్యాలను కల్పిస్తున్నారు.

**క్రీడాకారులు మెడల్స్ కొట్టినప్పుడు చూపే ఆధరణ ఎల్లప్పుడు చూపాలి :**

క్రీడాకారులు ఆయా రంగాలలో ప్రతిభ కనబరిచి మెడల్స్ సాదించినప్పుడు చూపే ఆధరణ మిగతా సమయాలలో కనబరిచాలి. ఎవరు క్రీడాకారులకు సహకారంగా ఉంటారు. వారిని ఏ విదంగా దేశం కోసం. క్రీడాకారుల కోసం ఉపయోగించుకోవాలనే ఆలోచన కలిగి ఉండాలి. తనకు ప్రభుత్వాల నుంచి ప్రోత్సాహం లభిస్తే జిమ్నాస్ట్ తో పాటు పిజికల్ ఫిట్నెస్ పై ప్రజలకు అవగాహన, శిక్షణ ఇవ్వడానికి ము ఒదుంటాను అంటున్నారు బుద్ధ అరుణారెడ్డి



ఆదిత్య టాలెంట్ హై స్కూల్ లో జరిగిన సైన్సు డే ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

# ఆదిత్య టాలెంట్ హై స్కూల్లో మూడు బాషల పండుగ

**బుద్వేల్ మార్చి 7 (ప్రభాత ఉదయం)**

తన చేతుల మీదుగా 14 సంవత్సరాల క్రితం పేద ప్రజలు నివాసం ఉండే కాటేదాన్ వెంకటేశ్వర కాలనీ లో ఏర్పాటు చేసిన పాఠశాల విద్యార్థులు నేడు ఉన్నత స్థానాలలో నిలవడం సంతోషకరమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. వెంకటేశ్వర కాలనీలో గల ఆదిత్య టాలెంట్ హై స్కూల్ లో శనివారం నిర్వహించిన మూడు బాషల పండుగ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభ ను గుర్తించి వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ మాట్లాడుతూ, ఆదిత్య టాలెంట్ హై స్కూల్ విద్యార్థులు చేపట్టిన సైన్స్ ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉస్కెమూరి నిరంజన్, అనిత రామక్రిష్ణ, పి.సూర్యనారాయణ, పాఠశాలల సంఘం నాయకులు ఎం ప్రభాకర చారి, మాజీ కౌన్సిలర్ సీహెచ్ క్రిష్ణాగౌడ్, నాయకులు సరికొండ వెంకటేశ్, సుదాకర్ గౌడ్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ స్థలంలో రేకుల ప్రహరీ నిర్మాణంపై అభ్యంతరాలు, పోలీసు కేసులు

**బుద్వేల్, మార్చి 7 (ప్రభాత ఉదయం):**

అత్తాపూర్ రాంబాగ్ రామాలయం, చిన్న అనంతగిరి శివాలయం ల మద్య ఉన్న ఖాళీ భూమి లో సిక్కులు శనివారం షెడ్డు వేయడం తో వివాధం నెలకొంది. ఇది తమకు స్వాతంత్ర్యానికి పూర్వమే నిజాం నవాబుల కాలంలో ఇచ్చారని చెబుతు, కోర్టు కూడా తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని పేర్కొంటు షెడ్డు వేశారు. దానికి అభ్యంతరం చెబుతు రామాలయం, శివాలయం కు చెందిన భక్తులు, బీజేపీ నాయకులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో రంగ ప్రవేశం చేసిన దేవదాయ ధర్మాదాయశాఖ అధికారులు, రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది. అత్తాపూర్ పోలీసులు అక్కడ ఎలాంటి గొడవ జరుగకుండ జాగ్రత్తలు తీసుకున్నారు. రామాలయం పక్కన ఉన్న స్థలం మాదేనంటున్న సిక్కులకు అది ఎక్కడి నుంచి వచ్చిందో చూపాలని కోరగా వారి వద్ద సరైన పత్రాలు లేవు. దీంతో షెడ్డును తొలగించాలని సిక్కులను కోరగా వారు సోమవారం వరకు సమయం ఇవ్వాలని అధికారుకు విజ్ఞప్తి చేశారు. అధికారులు దానికి ఒప్పుకోవడం తో సమస్య సద్దుమణిగింది.

**దేవదాయ శాఖ స్థలంలో షెడ్డు వేసినందుకు పోలీసులకు ఫిర్యాదు**

రాంబాగ్ రామాలయం పక్కన, శివాలయం దగ్గరలో సిక్కులు రేకుల తో చుట్టు షెడ్డు వేయడంపై దేవదాయ శాఖ అధికారులు అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దానిపై పోలీసులు విచారణ చేసు బిన్నారు. సోమవారం లోగా సరైన పత్రాలు తీసుకురాకుంటే రేకుల తో వేసి షెడ్డు ప్రహరీని కూల్చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు.



అప్కో కాలనీలో చెత్త కుప్పలను చూపుతున్న టీడీపీ నాయకులు ఉస్కెమూరి విజయ్ కుమార్

# చెత్త కుప్పలను తొలగించరా ?

**బుద్వేల్, మార్చి 7 (ప్రభాత ఉదయం):**

మధుబన్ చౌరస్తా, అప్కో కాలనీ ప్రాంతాలలో రోడ్లపైన చెత్త కుప్పలు దర్శనమిస్తున్న అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదని టీడీపీ నాయకులు ఉస్కెమూరి విజయ్ కుమార్ అన్నారు. శనివారం ఆయన మధుబన్ కాలనీ, అప్కో కాలనీ ప్రాంతాలలో పేరుకుపోలు న చెత్త కుప్పలను పరిశీలించారు. ప్రభుత్వం 99 రోజుల ప్రణాళిక చేపడుతున్నప్పటికి కాటేదాన్, మైలార్దేవుపల్లి ప్రాంతాలలో రోడ్లపై చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయన్నారు. దీంతో ఈ ప్రాంత ప్రజలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారన్నారు. అధికారులు స్పందించి చెత్త కుప్పలను తొలగించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలన్నారు.

# రాజేంద్రనగర్ ఆదర్శ విద్యాలయ హైస్కూల్‌లో సైన్స్ అండ్ కల్చరల్ డే వేడుకలు

### పాల్గొన్న వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్, పలువురు పోలీసు ఉన్నతాధికారులు, నాయకులు

### ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు.. ఫోక్సో చట్టం పై అవగాహన కల్పిస్తూ విద్యార్థుల ప్రదర్శన








ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ముఖ్య అతిథులు

**బుద్వేల్ , మార్చి 7 (ప్రభాత ఉదయం) :**

రాజేంద్రనగర్ ఆదర్శ విద్యాలయ హై స్కూల్ ఆధ్వర్యంలో శనివారం సైన్స్ అండ్ కల్చరల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ జి శరవన్ కుమార్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ హరి హర క్షేత్రం ఆవరణలో జరిగిన ఈ సైన్స్ అండ్ కల్చరల్ డే వేడుకల్లో ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ప్రత్యేక ఆహ్వానితులుగా రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్, గ్రేహౌండ్స్ కు చెందిన డీఎస్పీ లు జ్ఞానేశ్వర్, బేగ్, కలీం లతో పాటు రాజేంద్రనగర్ వర్తక సంఘం అధ్యక్షులు పెండ్యాల రామకృష్ణ , ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సుల్తాన్ అమరేందర్, బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వైస్ శ్రీధర్ లు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రాథమిక విద్య అతి ముఖ్యమైనదని గుర్తు చేశారు. ప్రాక్టికల్ విద్యా బోధన చాలా అవసరమన్నారు . ఆదర్శ విద్యాలయ కు చెందిన పలువురు విద్యార్థులు చేసిన సైన్స్ ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. ఫోక్సో చట్టంపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులు చేపట్టిన ప్రదర్శన తల్లిదండ్రులను ఆలోచింపజేసిందని గుర్తు చేశారు. చదువుకుంటేనే భవిష్యత్తు




నృత్య ప్రదర్శన లు




చిన్నారులు

ఉందని, విద్యార్థి దశలో విద్యార్థులు చదువు పట్లనే దృష్టి సారించాలన్నారు. చదువుకునే సమయంలో సెల్ ఫోన్లకు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. ఆన్ లైన్ గేముల జోలికి వెళ్లవద్దన్నారు. సెల్ ఫోన్ లో వచ్చే సమాచారాలను ఒకటికి పది సార్లు అధ్యయనం చేసి చెడు వాటికి దూరంగా ఉండాలన్నారు.

**150 మంది విద్యార్థులకు గ్రాడ్యుయేషన్:**

రాజేంద్రనగర్ ఆదర్శ విద్యాలయ హై స్కూల్లో ప్రాథమిక విద్య చదివిన 150 మంది విద్యార్థులకు శనివారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి సర్టిఫికెట్లను, మెడల్స్ ను అందజేశారు. సందర్భంగా విద్యార్థులు చేపట్టిన 32 రకాల డ్యాన్సులు విద్యార్థులను , తల్లిదండ్రులను చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. లుంగీ డాన్స్, పెద్దిరెడ్డి సాంగ్ అందరిని నవ్వించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు జి కళ్యాణి, ఎం రాంబాబు యాదవ్, ప్రధానోపాధ్యాయురాలు గిరిజాదేవి, వైస్ ప్రిన్సిపాల్ అఫ్సర్ షహీన్, ఉపాధ్యాయులు లావణ్య, తులసి , రేష్మ, నాయకులు డాక్టర్ వి శ్రీరాములు, వీర్లపల్లి నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# ద్రాక్ష సాగుతో లాభాలు... ప్రారంభమైన ద్రాక్ష మేళా



ద్రాక్ష తోట

**బుద్వేల్, మార్చి 7 (ప్రభాత ఉదయం)**

ద్రాక్ష సాగు కు హైదరాబాద్ అనుకూలమని, హైదరాబాద్ పరిసర జిల్లాలలో ద్రాక్ష సాగు విస్తీర్ణం పెంచుకుంటే రైతులకు లాభాలు ఉంటాయని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. రాజేం ద్రనగర్ ద్రాక్ష పరిశోదన స్థానం లో శనివారం ద్రాక్ష పండుగ ప్రారంభమైంది. ఒకప్పుడు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 15వేల ఎకరాలలో ద్రాక్ష సాగు ఉండేదని, నేడు నాలుగు వందల ఎకరాలకు పడిపోయి ఒదన్నారు. రియల్ ఎస్టేట్ పెరగడం ప్రధాన కారణమైతే పంట సాగు ఖర్చులు ప్రత్యేకించి కూలీల ఖర్చులు పెరగడంతో చాలా మంది ద్రాక్ష తోటలు తీసివేశారన్నారు. ఒకప్పుడు హైదరాబాద్ కు గ్రేప్ సిటీ గా పేరుండేదని, అనాబ్ హి షాహీ వంటి రకం ఆ రోజు హైదరాబాద్ ప్రాంతంగానే అభివృది చెందిందని చెప్పారు. కార్యక్రమంలో పద్మశ్రీ చింతల వెంకట్ రెడ్డి, ద్రాక్ష నిపుణులు డాక్టర్ రంగారెడ్డి, డాక్టర్ శ్రీనివాస రావు, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ భగవాన్, ఉన్నతాధికారులు డాక్టర్ డి లక్ష్మీనారాయణ, డాక్టర్ అనితా కుమారి, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ వెంకటలక్ష్మి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ పిడిగెం సైదయ్య, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి

# పోష్ చట్టంతోనే మహిళలకు రక్షణ

### జిల్లా ఉచిత న్యాయ సేవా సమితి సెక్రటరీ సౌజన్య

**పటాన్ చెరు, మార్చి 7 (ప్రభాత ఉదయం):**






జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పటాన్చెరువు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పనిచేసే సిబ్బందికి పనిచేసే ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం పోష్ యాక్ట్ పై అవగాహన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. మహిళలకు సురక్షితమైన పని వాతావరణం కల్పించడం సంబంధిత చట్టాలపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ సౌజన్య మాట్లాడుతూ, మహిళలపై లైంగిక వేధింపులు చట్టపరంగా తీవ్రమైన నేరమని పేర్కొన్నారు. పనిచేసే ప్రదేశాలలో మహిళలకు భద్రత కల్పించడం ప్రతి సంస్థ బాధ్యత అని ఆమె తెలిపారు. పోష్ యాక్ట్ అమలులో భాగంగా ప్రతి కార్యాలయంలో అంతర్గత ఫిర్యాదు కమిటీ ఉండాలని అలాగే పాక్సో చట్టం ద్వారా బాలలపై జరిగే లైంగిక నేరాలకు కఠినమైన శిక్షలు విధించబడుతున్నాయని వివరించారు. గృహహింస ద్వారా కుటుంబంలో మహిళలు ఎదుర్కొనే హింసకు చట్టపరమైన రక్షణ లభిస్తుందని తెలిపారు.

ఇటీవలి కాలంలో సోషల్ మీడియా వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ వేధింపులు, ఆన్‌లైన్ మోసాలు వంటి సమస్యల నుండి మహిళలు జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. ఎలాంటి అన్యాయం జరిగినా మహిళలు భయపడకుండా చట్టపరమైన సహాయం పొందాలని, జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని ఆమె పేర్కొన్నారు. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా సమాజంలో మరింత ధైర్యంగా ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. అదేవిధంగా మహిళా, శిశు, వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి లలిత కుమారి మాట్లాడుతూ, పనిచేసే ప్రదేశాలలో మహిళలు ఎదుర్కొనే లైంగిక వేధింపులను నివారించడంలో పోష్ యాక్ట్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి కార్యాలయంలో తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదు కమిటీ ఏర్పాటు చేయాల్సిన అవసరం, లోకల్ కమిటీ పాత్ర, ఫిర్యాదు చేసే విధానం, అలాగే మహిళలు ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయడానికి ఉపయోగపడే షి బాక్స్ పోర్టల్ గురించి సవివరంగా వివరించారు. మహిళలు భయపడకుండా తమ హక్కుల కోసం ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పటాన్చెరువు ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపీవో శ్రీ జయరాం, మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త పల్లవి, ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్లు, న్యాయ సేవా సంస్థ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో హెల్ప్ లైన్ నెంబర్స్ మరియు పోష్ ఆక్ట్ పోస్టర్స్ ఆవిష్కరించారు.

---

### మహిళామణులకు అంతర్జాతీయ
## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

### కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 07(ప్రభాత ఉదయం)**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మార్చి 8 న పురస్కరించుకొని మహిళామణులందరికీ కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మహాదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ... సమాజ నిర్మాణంలో మహిళలు పోషిస్తున్న పాత్ర అపూర్వమని, కుటుంబం నుంచి దేశాభివృద్ధి వరకు ప్రతి రంగంలో మహిళల సేవలు అమూల్యమని, మహిళల సాధికారత లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదని, విద్య, ఉపాధి, రాజకీయాలు,




శాస్త్రసాంకేతిక రంగాలు, క్రీడలు వంటి ప్రతి విభాగంలో మహిళలు ప్రతిభ చాటుతూ దేశ ప్రగతిలో కీలకభాగస్వాములవుతున్నారని తెలిపారు. మహిళల ఆత్మవిశ్వాసం, పట్టుదల, కష్టపడి పనిచేసే తత్వం సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడం, మహిళల సంక్షేమం కోసం వివిధ పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా మహాలక్ష్మి వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మహిళల భద్రత, గౌరవం, సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు. విద్యావంతమైన మహిళ సమాజానికి మార్గదర్శకురాలిగా నిలుస్తుందని, అందుకే బాలికల విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల సాధికారతకు మాత్రమే కాకుండా వారి హక్కులు, అవకాశాలపై సమాజంలో అవగాహన పెంచే సందర్భంగా నిలుస్తుందని, మహిళలు అన్ని రంగాల్లో మరింత ముందుకు సాగి విజయ శిఖరాలను అధిరోహించాలని, రాష్ట్రంలోని ప్రతి మహిళ ఆరోగ్యంగా, సంతోషంగా, గౌరవంతో జీవించాలని అన్నారు.

---

## ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఎరువుల విక్రయ కేంద్రాల నిర్వహణ

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు

**జనగామ జిల్లా ప్రతినిధి,మార్చి 07(ప్రభాత ఉదయం):**



జిల్లా రైతులకు విత్తనాలు ఎరువులు సకాలంలో, సులభంగా అందుబాటులో ఉండే విధంగా ప్రతి క్లస్టర్‌లో స్వయం సహాయక సంఘాల ద్వారా ఎరువుల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.స్వయం సహాయక గ్రూవు (ఎస్‌ఎచ్జి) సభ్యులు ఫర్టిలైజర్ షాప్ నిర్వహణ అంశం మీద శనివారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమన్వయ సమావేశం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ అవసరాల సామగ్రి రైతులకి మరింత సులభం గా అందించేందుకు వ్యవస్థను బలోపేతం చేయడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.రాబోయే సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఇన్‌పుట్‌లు పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.జనగామ జిల్లాలో మొత్తం 62 క్లస్టర్లు ఉన్నాయని, ప్రతి క్లస్టర్‌లో ఒక ఎరువుల విక్రయ కేంద్రంను స్వయం సహాయక సంఘాల ద్వారా ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు ఎరువులు, విత్తనాలు సమీపంలోనే అందుబాటులోకి రావడంతో పాటు రైతుల సమయం, రవాణా ఖర్చు కూడా తగ్గుతుందని చెప్పారు.అలాగే ఈ కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాలకు ఆర్థికంగా స్థిరత్వం కలగడంతో పాటు వారి ఆదాయం పెరుగుతుందని, దీని ద్వారా గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతకు కూడా తోడ్పాటు లభిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత అధికారులు డిఆర్డిఓ తో సమన్వయం చేసుకొని అవసరమైన అర్హతలు, లైసెన్సులు, శిక్షణ, ఇతర ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేసి ప్రతి క్లస్టర్‌లో ఎరువుల విక్రయ కేంద్రం స్థాపనకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాబోయే సాగు సీజన్‌కు ముందుగానే ఈ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులోకి రావడమే కాకుండా వ్యవసాయ ఉత్పాదకత పెరగడానికి కూడా దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ , జిల్లా వ్యవసాయ అధికారి , సహాయ వ్యవసాయ సంచాలకులు , వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్లు కమ్యూనిటీ కోఆర్డినేటర్లు లు పాల్గొన్నారు.

---

# ప్రజాసేవలో ముందున్నవారికే జీహెచ్ఎంసి టికెట్లు

### కూకట్ పల్లి నియోజకవర్గం వసంతనగర్ డివిజన్‌లో పాదయాత్ర

### స్థానిక సమస్యలపై వెంటనే స్పందించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిబండి రమేష్

**కూకట్ పల్లి, మార్చి 7 (ప్రభాత ఉదయం)**



ప్రజాసేవలో నిజాయితీగా పనిచేసి ప్రజాభిమానం సంపాదించిన వారికే రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో పార్టీ టికెట్లు కేటాయించ బడతాయని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే భాగంగా ఆయన శనివారం వసంతనగర్ డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ ప్రాంతంలో స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆయన శ్రద్ధగా విని, వెంటనే స్పందిస్తూ వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలతో నేరుగా కలిసిపోతూ వారి సమస్యలను పరిష్కరించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అలాగే పార్టీ నాయకుడు సాయిబాబా చౌదరి ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని బండి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. నగర అభివృద్ధి కోసం భారీ నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టారని పేర్కొన్నారు. హైడ్రా ఏర్పాటు కొందరికి ఇబ్బందిగా కనిపించినప్పటికీ నగరంలోని నీటి వనరులు, పార్కులు, చెరువులు, కుంటలను రక్షించడంలో ఇది కీలక పాత్ర పోషించిందని చెప్పారు. హైడ్రా చర్యల వల్ల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తులు, నీటి వనరులు కాపాడబడ్డాయని వివరించారు. అలాగే అభివృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రులు ఎన్టీ రామారావు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి వంటి నాయకుల స్ఫూర్తితోనే రేవంత్ రెడ్డి తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళు_న్నారని అన్నారు. అదేవిధంగా కూకట్‌పల్లిలోని ప్రముఖ నల్లచెరువును సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంతో ఆ ప్రాంత అభివృద్ధికి కొత్త దిశలో అడుగులు పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్, బీసీ సెల్, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---



మున్సిపల్ కమిషనర్ తో జిల్లా కలెక్టర్ పరిశీలన

## పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 07(ప్రభాత ఉదయం)**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని నెల్లుట్ల గ్రామ పంచాయతీ పరిధిలో గల చెరువు వద్ద రోడ్డుకు ఇరువైపులా జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ కవర్లు, చెత్త తొలగింపు పరిక్రియను పక్కాగా చేపట్టాలని సూచించారు. అలాగే రోడ్ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## మహిళల భద్రతకు సమాజం మొత్తం బాధ్యత వహించాలి

### స్టాండ్ విత్ హర్' నినాదంతో ఇబ్బందుల్లో ఉన్న మహిళలకు అండగా నిలబడాలి -- డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, మార్చి 7 (ప్రభాత ఉదయం)**

మహిళల భద్రతను కేవలం ప్రభుత్వ బాధ్యతగా కాకుండా సమాజం మొత్తం సామాజిక బాధ్యతగా భావించాలని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. ఇబ్బందుల్లో ఉన్న మహిళలకు అండగా నిలబడేందుకు "స్టాండ్ విత్ హర్" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో మహిళల భద్రత లక్ష్యంగా చేపడుతున్న "స్టాండ్ విత్ హర్" కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు కూకట్‌పల్లి జేఎన్టీయూ క్యాంపస్ కు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ తో కలిసి పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ, సాంకేతికత అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో సోషల్ మీడియా వేదికలపై మహిళలపై వేధింపులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు కఠినమైన చట్టాలు మాత్రమే కాకుండా, సమాజంలో ప్రతి వ్యక్తి తన బాధ్యతను గుర్తించి నైతిక విలువలతో ప్రవర్తించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల భద్రతను సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి మహిళను మన ఇంటి ఆడబిడ్డగా భావించి గౌరవించడం సమాజపు కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం మాత్రమే కాకుండా మహిళల గౌరవం, భద్రత కోసం నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజా ప్రభుత్వం మహిళల సాధికారతకు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని ఆయన తెలిపారు. రేషన్ కార్డుల నుంచి ఇందిరమ్మ ఇళ్ల వరకు అనేక సంక్షేమ పథకాలను మహిళల పేరుతోనే అందిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు, ఆర్టీసీ అద్దె బస్సుల వంటి అవకాశాల ద్వారా మహిళలను వ్యాపారవేత్తలుగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు."తెలంగాణ రైజింగ్ 2047" విజన్ లక్ష్య సాధనలో మహిళల ముందడుగు కీలకమని డా. సత్యం శ్రీరంగం స్పష్టం చేశారు. మహిళలు ఆర్థికంగా బలపడితేనే తెలంగాణ రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని పేర్కొన్నారు. మహిళలకు సంపూర్ణ భద్రత కల్పించడం ద్వారా మాత్రమే ఈ లక్ష్యాలను సాధించగలమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళా ప్రతినిధులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి

### పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్రారెడ్డి

**కూకట్ పల్లి, మార్చి 7 (ప్రభాత ఉదయం)**

విద్యార్థులు చిన్నతనం నుంచి అన్ని రంగాల్లో రాణించాలని కూకట్ పల్లి జోన్ వెంకటేశ్వర నగర్ డివిజన్, పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. పాపిరెడ్డి నగర్ లోని రెయిన్‌బో హై స్కూల్లో శుక్రవారం సాయంత్రం జరిగిన ప్రీ-ప్రైమరీ డే, గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల కర్సస్పాండెంట్ విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పి.ధర్మారావు, రెయిన్‌బో హై స్కూల్ ప్రిన్సిపల్ సునీత, షాపూర్ బ్రాంచ్ ప్రతినిధి హరీష్, లక్ష్మి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు లక్ష్మి తో పాటుగా విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## మహిళల స్వయం ఉపాధి కోసం

# బ్యాంకు రుణాలు సరళతరం

### స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అత్తాపూర్ బ్రాంచ్ మేనేజర్ కందుకూరి దివ్యభారతి

### మహిళలు వ్యాపార రంగంలో రాణించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలు: బిజెపి ఎంఎస్ఎంఈ కోఆర్డినేటర్ రాధిక దేశ్ పాండే

### మన సంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకు తెలియజేయాలి: బిజెపి సీనియర్ నాయకురాలు ఉమారాణి



మహిళలనుద్దేశించి మాట్లాడుతున్న ఎస్ బి ఐ అత్తాపూర్ బ్రాంచ్ మేనేజర్ కందుకూరి దివ్య భారతి



కందుకూరి దివ్య భారతి ని సన్మానిస్తున్న బీజేపీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితా రెడ్డి





మహిళా నేతలకు సన్మానం

**రాజేంద్రనగర్, మార్చి 7(ప్రభాత ఉదయం)**

మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు సరళతరం చేశాయని వాటిని సద్వినియోగం చేసుకొని రాణించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అత్తాపూర్ బ్రాంచ్ మేనేజర్ కందుకూరి దివ్యభారతి అన్నారు. శనివారం ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడ డివిజన్ లో గల బిజెపి మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ని మేకల వనితా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేనేజర్ దివ్యభారతిలి ప్రసంగిస్తూ... కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళ అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తుందని ఆ పథకాలు బ్యాంకు రుణాల ద్వారా సద్వినియోగం చేసుకొని ఆర్థిక పురోభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో క్లౌడ్ కిషన్ అనేది టాపిక్ ఉంది క్లౌడ్ కిచెన్ స్టార్ట్ చేద్దాం అనుకునే వారికి ప్రాజెక్ట్ రిపోర్ట్ తో బ్యాంకు ను సంప్రదిస్తే వెంటనే పరిశీలించి రుణం అందజేస్తుందన్నారు. కొత్త ఆలోచనలతో స్వయం ఉపాధి పొందటానికి మంచి అవకాశాలు ఉన్నాయని ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకొని వ్యాపార రంగంలో మహిళలు రాణించాలన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం బలంగా ఉంటుందని అందుకోసం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాజీ రైల్వే బోర్డు మెంబర్ గొట్టాల ఉమారాణి మాట్లాడుతూ... భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఎంత గొప్ప వని ఆ సాంప్రదాయాలను భావితరాలకు తెలియజేస్తూ మహిళలు తమ కుటుంబాన్ని ఆరోగ్యవంతమైన ఆర్థికపరమైన పరిపుష్టి తో ముందుకు సాగేందుకు శ్రీకారం చుట్టాలన్నారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా సమాజ హితం కోసం కూడా భాగస్వాములు కావాలన్నారు. మనం ఉద్యోగాలు , వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుతూ దేశం గురించి కూడ ఆలోచించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మన దేశం బాగుంటేనే మనం బాగుంటాం. మనదేశంలో ఎక్కడైతే శ్రీలంకలో గాని పాకిస్తాన్ లాగానే బంగ్లాదేశ్ లాగానే అక్కడక్కడ దేశాలలో ఏం జరుగుతుందో నాకెందుకు అనొద్దు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మహిళలకు పూర్తి భద్రత కల్పిస్తుందన్నారు. పక్క దేశాలైన పాకిస్తాన్ బంగ్లాదేశ్ దేశాలలో మహిళలకు భద్రత కరువైందన్నారు. బిజెపి ఎం ఎస్ ఎం ఈ తెలంగాణ కోఆర్డినేటర్ పాండే మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం అత్యధిక ప్రాధాన్యతనిస్తూ వారికోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు.బిజెపి మహిళా మోర్చా కార్యదర్శిని మేకల వనిత రెడ్డి మాట్లాడుతూ... కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో మహిళల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళా సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ వారు అన్ని రంగాల్లో రాణించటానికి ప్రోత్సహిస్తుందన్నారు. విద్య, వైద్యం, ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి దిశలో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శిని అనురాధ, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## నిలువ నీడ కరువాయ్యే...

### ఫ్లెక్సీల నీడనే ఆర్టీసి బస్సుల కోసం ప్రయాణికుల నిరీక్షణ

### బస్సు షెల్టర్ లేక ప్రయాణికుల ఇక్కట్లు

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 7 ( ప్రభాత ఉదయం)**

మండుటెండల్లో మలమల మాడుతున్నారు. అకాల వర్షాలతో తడుస్తున్నారు. అయిన అధికారుల్లో చలనం కరువాయ్యే. బస్సు షెల్టర్ లు లేక ప్రయాణికులు నరకయాతన పడుతుంటే ఆర్టీసి అధికారులు కాని, జిల్లా ఉన్నతాధికారులు స్పందన కరువాయే. ప్రయాణికుల పడుతున్న నరకయాతన ఎంతోకాలంగా వెల్లువెత్తుతున్నా సంబంధిత యంత్రాంగాలకు చీమకుట్టినట్లు కూడా లేదు. ఈ నేపథ్యంలో గద్వాల పట్టణంలో బస్‌షెల్టర్లు దుస్థితి..ప్రయాణికుల వెతలపై స్పెషల్ స్టోరీ.. జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పాతబస్టాండ్, సర్కార్ హాస్పిటల్, మున్సిపల్ ఆఫీస్ తదితర ప్రాంతాలలో ఆర్టీసి బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న గద్వాల పట్టణంలో నిత్యం వేలాది మంది ప్రయాణికులు గద్వాల మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. గద్వాల మీదుగా కర్నూల్, హైదరాబాద్, రాయచూర్, మక్తల్, మంత్రాలయం, అయిజ వివిధ ప్రాంతాలకు ప్రయాణికులు నిత్యం ప్రయాణిస్తుంటారు. ఆర్టీసి బస్సులు వచ్చే సమయం వరకు వేచి ఉండే ప్రయాణికులు బస్ షెల్టర్ లేక ఎండకి ఎండుతూ వానకు తడుస్తూ ప్రయాణించవలసిన పరిస్థితి నెలకొంది. ఆర్టీసీ అధికారులు ఆర్టీసీ ప్రయాణం సురక్షితం ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేయాలి, అని చెబుతున్న ఆర్టీసీ ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడంలో ఆ శాఖ అధికారులు విఫలమైనట్లు ప్రయాణికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ప్రయాణికుల సంఖ్య పెరుగుతుంది. దానికి అనుగుణంగా గద్వాలలో పాతబస్టాండ్(విష్ణు ప్రియ హోటల్ ఎదురుగా, ఆపోలో ఫార్మర్సి మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్), ప్రభుత్వ ఆసుపత్రి, ఆంధ్రబ్యాంకు ఏటిఎం(మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా), కొత్త కలెక్టరేట్, తదితర ప్రాంతాలలో బస్సు షెల్టర్ ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని ప్రయాణికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గద్వాల జిల్లా ఏర్పడి పదేండ్లు కావొస్తున్న గద్వాల ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల కోసం బస్సు షెల్టర్ లు ముందుకు రాకపోవడంతో శోచనీయం. ఫ్లెక్సీ నీడనే ఆసర చేసుకుని బస్సుల కోసం నిరీక్షణ చేయాల్సి వస్తుందని ప్రయాణికులు ఆవేధన చెందుతున్నారు. గద్వాలలో ప్రయాణికులు సౌకర్యార్థం అనువైన ప్రాంతాలలో బస్ షెల్టర్ లు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత ప్రయాణికులు కోరుతున్నారు.

# లింగ వివక్షలేని సమాజం కోసం కృషి చేయాలి: ఎండీ అశోక్ రెడ్డి

## జలమండలిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



జలమండలి కేంద్ర కార్యాలయంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎండి అశోక్ రెడ్డి, మహిళ అధికారులు




కార్యక్రమంలో మహిళలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎండి అశోక్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 7 (ప్రభాత ఉదయం)**

లింగ వివక్షత లేని సమాజం మన అందరి బాధ్యత అని.. అందుకు ప్రతి ఒక్క లింగ వివక్ష నిర్మూలనకు ఇంటి నుండే నాంది పలకాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో జలమండలి ఉమెన్స్ మినిస్టీరియల్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా, జేఎండీ మియాంక్ మిట్టల్ తో హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మహిళా ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ... లింగ వివక్షతను సమూలంగా నిర్మూలించుటకు మనమందరం మన ఇంటి నుండే ప్రారంభించాలని అన్నారు. కాలానుగుణంగా లింగ వివక్షత తగ్గుతున్నదని సమూల నిర్మూలనకు ప్రజలను మరింత చైతన్య పరచవలసిన అవసరము ఉందని అన్నారు.అలాగే స్వేచ్ఛ ప్రతి మనిషికి అవసరమని, అయితే ఆ స్వేచ్ఛ పరిమితులతో, బాధ్యతలతో ఉంటేనే సమాజం సురక్షితంగా.. సమతుల్యంగా ఉంటుందని చెప్పారు. అయితే అదే సమయంలో, స్వేచ్ఛతో పాటు బాధ్యత, సంస్కారం, భద్రతపై అవగాహన ఉండాలి. మహిళలకు స్వేచ్ఛ అవసరని అది విద్యలో, ఉద్యోగంలో, అభివృద్ధిలో ముందుకు సాగడానికి అవకాశాలు ఉండాలని ఆకాంక్షించారు.జేఎండీ మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ.. ఎన్నో త్యాగాలతో, ఎన్నో పోరాటాలతో శ్రామిక మహిళలు పోరాటం చేసి సాధించుకున్న హక్కుల ఫలితంగా మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించారని చెప్పారు. ముందుకాలంతో పోల్చితే రోజురోజుకి మహిళలు ముందుకు సాగుతున్నారని అన్నారు.ఈ రోజున వారు సాధించిన విజయాలకి గుర్తుగా వారిని గౌరివించే రోజని గుర్తు చేసారు.మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు పలు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను ప్రధానం చేశారు.జలమండలి ఉమెన్స్ మినిస్టీరియల్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు శైలజ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు మాజీ టీఎన్జీవో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రేచల్, ప్రత్యేక అతిథిగా మదర్ ఫౌండేషన్ చైర్మన్ సంధ్య రెడ్డి, ప్రముఖ వైద్యురాలు అఖిలా సుందర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి పర్సనల్ డైరెక్టర్ ముహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ఉమెన్స్ మినిస్టీరియల్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బిల్కిస్ బాను బోర్డు మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608